06ATP27_06ATP27.qxd 22-07-2023 PM 10:42 Page 1



## రెండు రోజులుగా తెరచుకోని మండల విద్యాధికారి కార్యాలయం..!

**- రెండవ సెమిస్టర్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామంటున్న ఎంఈఓ - ప్రైవేటు పాఠశాలలకు సంబంధించిన సమాచారం ఇవ్వకుండా గోప్యతపై విమర్శలు**


రెండు రోజులుగా తాళంవేసివున్న ఎంఆర్‌సీ భవనం

**ఉరవకొండ, జూలై 22 ప్రభాతవార్త :** పట్టణంలోని మండల విద్యాధికారి కార్యాలయం గత రెండు రోజులుగా మూతపడింది. ఇద్దరు ఎంఈఓలు, మండల లెవెల్ అకౌంటెంట్, కంప్యూటర్ ఆపరేటర్, మెసెంజర్ పని చేస్తున్న కార్యాలయంలో ఒక్కరు కూడా ఉండకుండా తాళాలు వేసి ఉండటంపై విమర్శలు వినిపిస్తున్నాయి. పాఠ్య పుస్తకాలు పంపిణీ పేరుతో కార్యాలమే తెరవకుండా తాళాలు వేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండల విద్యాధికారి కార్యాలయం జనావాసాల మధ్య ఉండటంతో అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యం కొనసాగుతోందని కార్యాలయాన్ని మరొక చోటికి మార్చాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నాయి. కార్యాలయానికి ఎవరు ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారో కూడా తెలియడంలేదని అంటున్నారు. ప్రైవేటు పాఠశాలలకు సంబంధించిన సమాచారం ఏదైనా అడిగితే ఇవ్వకుండా ఎంఈఓ గోప్యత పాటిస్తున్నారని ఫీజుల దోపిడి, పాఠ్యపుస్తకాలు, యూనిఫారమ్‌లు, స్టేషనరీ విక్రయాలు జరుగుతున్నాయని ఆధారాలు చూపినా సరిగ్గా స్పందించడంలేదని మండిపడుతున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**వివరణ :** కార్యాలయానికి రెండు రోజులుగా వేసిన తాళం వేసినట్టే ఉండటంపై 'ప్రభాతవార్త' మండల విద్యాధికారి ఈశ్వరప్పకు ఫోన్ చేసి వివరణ కోరగా ఆయన పొంతనలేని సమాధానం చెప్పుకొచ్చారు. రెండు రోజుల నుంచి రెండవ సెమిస్టర్ పాఠ్యపుస్తకాలను పాఠశాలకు పంపిణీ చేస్తున్నామని అందుకే కార్యాలయం మూసివేయాల్సి వచ్చిందని తాను ఈరోజు సెలవులో ఉన్నానని ఏదైనా ఉంటే సోమవారం మాట్లాడుదామంటూ ఫోన్ కట్ చేయడం విశేషం.

## పీర్ల చావిడి నిర్మాణానికి అనుమతులివ్వొద్దంటూ స్థానికుల ధర్నా

**- క్షేత్రస్థాయిలో ఏర్పడే ఇబ్బందులను పంచాయతీ కార్యదర్శికు వివరించిన కొలిమి ప్రాంత వాసులు**

**ఉరవకొండ, జూలై 22 ప్రభాతవార్త :** మా ప్రాంతంలోని పీర్ల చావిడి నిర్మాణానికి అనుమతులివ్వొద్దంటూ పట్టణంలోని కొలిమి ప్రాంతానికి చెందిన ప్రజలు శనివారం స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కార్యాలయ ప్రధాన ద్వారం ముందు బైటాయించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా స్థానికులు పామిడి జాకీర్, హాజీమంగ్ బాబా, చాంద్‌బాషా, మేటి బసవరాజు, చంగల భోజరాజు తదితరులు మాట్లాడుతూ సర్వే నంబర్ 574 ఎ,బి, 575 ఇ, ఎల్పీ నంబర్ 523/1985 హైదరాబాద్ లేఅవుట్‌లోని పబ్లిక్ పర్పస్ స్థలంలో గ్రామ సచివాలయం నిర్మిస్తుండగా కొందరు అక్కడే పీర్ల చావిడి నిర్మించాలని ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. రెండు రోజుల క్రితం పంచాయతీ సర్వేయర్ వచ్చి కొలతలు ఇచ్చారని స్థానికులందరూ వ్యతిరేకిస్తున్నా కొందరు అక్కడ శాంతిభద్రతల సమస్యల సృష్టించాలన్న ఉద్దేశంతోనే మొండిగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. అక్కడ పీర్ల చావిడి నిర్మాణం జరుగకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శికు ఇదివరకే రాతమూలకంగా విన్నవించామని అయినా పీర్ల చావిడి నిర్మాణానికి కొందరు చర్యలు వేగవంతం చేయడంతో ఆందోళన చేయాల్సి వస్తోందన్నారు. ఈక్రమంలోనే ఆందోళన కారులతో మాట్లాడిన పంచాయతీ కార్యదర్శి గౌస్‌సాహెబ్ తాము పీర్ల చావిడి నిర్మాణానికి అనుమతులివ్వలేదని ఇక మీదట కూడా ఇవ్వమని భరోసా ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.


పంచాయతీ కార్యదర్శికు పరిస్థితిను వివరిస్తున్న స్థానికులు

## వైభవంగా శ్రీవారి పల్లకీ ఉత్సవం

**- లక్ష్మినరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు**

**ఉరవకొండ, జూలై 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం ఆషాడ శుద్ధ చవితి శనివారం సాయంత్రం శ్రీవారి పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె. విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరి్చన ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


శ్రీవారి పల్లకీ ఉత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్న సురక్ష కార్యక్రమం


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**ధర్మవరం, జూలై 22, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్న సురక్ష కార్యక్రమమని, 11 రకాల పర్టిఫికెట్లను నేటి ప్రభుత్వం ఉచితంగా ప్రజలకు అందజేయడం గర్వించదగ్గ విషయమని మున్సిపల్ చైర్మన్ కాజర్ల లక్ష్మి తెలిపారు. అ సందర్భంగా శనివారం పట్టణంలోని ప్రథమిక ఆరోగ్య కేంద్రంలోనూ, తారకరామాపురంలోని శ్రీనివాస కళ్యాణ మండపం నందు జగనన్న సురక్ష కార్యక్రమమును మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్ వేముల జయరాంరెడ్డి, కౌన్సిలర్లు మేడాపురం వంకటేష్, రాయపాటి రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగాయి. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు పాదయాత్రలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నారని, నవరత్న సంక్షేమ ఫలాలను అర్హత గల వారందరికి అందిచడమే ప్రభుత్వం యేక్క లక్ష్యం అని తెలిపారు. రాజకీయాలకు కుల, మతాలకు అతీతంగా నేటి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలు గమని ంచాలని వారు తెలిపారు. ప్రజల యేక్క హక్కులను పోందే విధంగా ముఖ్య మంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. ఎంపికైన లబ్దిదారులకు 4694 సర్టిఫికెట్లను అందజేశారు. మొత్తం 5576 సర్వీసులను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఆనంద్, టీపీఆర్ఓ సుబ్బరాయుడు, వార్డు కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారథులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ జిల్లా పరిషత్‌చైర్మన్ కె.సి నారాయణకు ఘననివాళులు


కె.సి నారాయణ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న పరిటాల సునీత

**గుంతకల్లు టౌన్, జూలై 22 ప్రభాతవార్త :** మాజీ జిల్లా పరిషత్‌చైర్మన్, శ్రీశంకరానందగిరి స్వామి ఎడ్యుకేషన్ సొసైటీ మాజీ కరస్పాండెంట్ కె.సి నారాయణ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ మంత్రి పరిటాల సునీతతో పాటు పలువురు ప్రముఖులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంధంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కె.సి నారాయణ సేవలను పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్య క్రమంలో డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కె.సి హరికుమార్, ప్రిన్సిపాల్ గోపాల్, అధ్యాపకులు వెంకటరమణ, క్రిష్టయ్య, డాక్టర్ కె.వెంకటేశ్వర్లు, గోపి, అధ్యాపకులు, పట్టణ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో దంత వైద్య చికిత్సలను సద్వినియోగం చేసుకోండి


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**ధర్మవరం, జూలై 22, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్సలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూపరిండెంట్ డాక్టర్ నజీర్, దంత వైద్యులు డాక్టర్ వివేక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారంలో సోమ, బుధ, శుక్ర మూడు రోజులు మాత్రమే దంత వైద్య చికిత్సలను నిర్వహించడం జరుగుతుందన్నారు. నూతన దంత పళ్ళను కట్టుట, పుచ్చిపోయిన పళ్ళను తొలగించుట, దంతముల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారన్నారు. అతి చల్లటి పదార్థలు, కూల్డ్రింక్స్, స్వీట్లు ఎక్కువగా తినరాదని తెలిపారు. నాణ్యమైన దంత వైద్య చికిత్సలను కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## ఓటరు వెరిఫికేషన్‌ను పకడ్బందిగా నిర్వహించండి

**- తహాశీల్దార్‌కు వినతి**


ఓటరు వెరిపికేషన్ దృశ్యం

**అమరావురం, జూలై 22, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో బూత్ నంబర్ -13 నందు ఓటరు వెరిఫిఏషన్‌ను తహశీల్దార్ రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా ఇందులో మడకశిర నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు జయకుమార్, మండల తెలుగు యువత అధ్యక్షులు నాగరాజు, బూత్ కన్వీనర్ సిద్దేశ్వర్లు పాల్గొన్నారు. ఓటర్ వెరిపికేషన్‌లో భాగంగా స్థానికంగా లేని వారిని తోలగించాలని వారు తహశీల్దార్‌కు విన్నమించారు. ఆదేవిధంగా పక్కా ప్రణాళికతో సమాచారాన్ని సేకరించి ఆదార్ కార్డులు మరియు మరణ దృవీకరణ పత్రాలను పరిశీలించి స్థానికంగా ఉన్న కుటుంబ సభ్యులతో బిఎల్‌వోలు సమాచారాన్ని సేకరించాలని తహశీల్దార్ అదేశాంచారు.


## జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు లబ్ది


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ

**అమరాపురం, జూలై 22, ప్రభాతవార్త:** మండల పరిధిలో హెమావతి గ్రామం నందు జగనన్న సురక్ష పథకం కార్యక్రమం న చివాలయం-2 నందు స్థానిక సర్పంచ్ తిప్పేస్వామి ఆధ్వర్యం లో జరిగింది. ఈ సందర్భంగా జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఈరన్న, ఎంపిడిఓ మునిస్వామి, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తిలు పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ప్రజలకు లబ్ది చేకురిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమ నందు జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్, గ్రామ కార్యదర్శి నరేష్ బాబు, సచివాలయ కన్వీనర్ గొల్లమాలనపల్లి రంగనాథ్, విఆర్వో గిరీష్, సచివాలయ సిబ్బంది చైత్ర, డైరెక్టర్ గగన తదితరులు పాల్గొన్నారు

## సురక్షలో ప్రజలకు ఉచితంగా సర్టిఫికెట్లు

**- ప్రత్యేక అధికారి, ఎంపిడిఓ నరేంద్రకుమార్**


సర్టిఫికెట్లను అందజేస్తున్న దృశ్యం

**అగళి, జూలై 22 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అగళిలో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలోశనివారం జరిగింది. ఈసందర్భంగా ప్రత్యేక అధికారి, ఎంపిడిఓ నరేంద్రకుమార్ , తహశీల్దారు జమానుల్లా ఖాన్ మాట్లాడుతూ.. ఈ సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఉచితంగా 11 రకాల సర్టిఫికెట్లను అందజేస్తున్నట్లు తెలిపారు. ఉదాహరణకు ఆధార్‌ఫోన్ నెంబర్ అనుసంధానం, కొత్త రేషన్‌కార్డులు, రేషన్‌కార్డులో పేర్ల చేర్పించుట, తొలగించుట, క్యాస్ట్, ఇన్‌కం సర్టిఫికెట్లు, బర్త్ సర్టిఫికెట్లు లాంటివి అందజేస్తున్నామని సురక్ష ద్వారా ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రంగనాథ్, డిప్యూటీ తహశృల్దారు సుబ్బారావు, ఆర్‌ఐ గుర్రన్న, విఆర్ఓ దొడ్డేగౌడ, ఏఓ శేఖర్‌నాయక్, చంద్ర, అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ


పుస్తకాలు పంపిణీ చేసిన దృశ్యం

**అగళి, జూలై 22 ప్రభాతవార్త :** అగళి ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సెకండ్ సెమిస్టర్‌కు సంబంధించి పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ జాఫర్, పిఇటి నారాయణస్వామి విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే ఈ పుస్తకాల ద్వారా మంచి జ్ఞానాన్ని ఆర్జించి మంచి పేరు తీసుకురావాలని ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## వైసీపీ ప్రభుత్వం ఆర్భాటమే తప్ప అభివృద్ధి లేదు

**- తేదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ**


మాట్లాడుతున్న సవిత

**పెనుకొండ, జులై 22 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఆర్భాటమే తప్ప అభివృద్ధి ఎక్కడ లేదని ధ్వజమెత్తారు. శనివారం పట్టణంలో సవితమ్మ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. వాలంటీర్లపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఎందుకు అంత ప్రేమ వాలెంటీర్లు ప్రభుత్వ ఉద్యోగులైతే ఏ పద్ధతిని నియమించుకున్నావు అని ఆమె ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చెప్పినట్లు స్వచ్ఛంద సేవకులైతే ప్రభుత్వ సొమ్ము గౌరవవేతనాలు ఎందుకు ఇస్తున్నారని మండి పడ్డారు. వాలెటీర్లకు ఏ హక్కు ఉందని ప్రజల డేటాని సేకరిస్తున్నారో సమాధానం చెఆప్పలని డిమాండ్ చేశారు. ప్రశ్నిస్తే బూతులు తిట్టడం, వ్యక్తిగత జీవితాల గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతయుతమైన పదవిలో ఉండి జగన్‌రెడ్డి తన బాధ్యతను మరిచి బరితెగిస్తున్నారన్నారు. ప్రభుత్వ సభలలో ప్రతిపక్షాలను దూషించడం దారుణమని అన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ప్రజల మధ్య ఎలా మాట్లాడాలో తెలుసుకోవాలని హితవు పలికారు. నాకు ఎవరూ లేరు నేను పేదవాడని అంటున్న జగన్‌మోహన్‌రెడ్డికి సాక్షి పత్రిక, టీవీ ఛానల్, భారతి సిమెంట్ కంపెనీలు, ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. తల్లిని, చెల్లిని మోసం చేసిన జగన్‌మోహన్‌రెడ్డి బాబాయి హత్యను రాజకీయంగా వాడుకుని సీఎం అయినంత మాత్రాన వేదాలు మాట్లాడితే చెల్లుతాయని అనుకోవడం దుర్మార్గం అనిమండి పడ్డారు. ప్రభుత్వ మీటింగ్‌లు పెట్టి చంద్రబాబు, లోకేష్, బాలయ్యను తిట్టడానికే ముఖ్యమంత్రి సభలు ఏర్పాటు చేస్తున్నట్లు ఉందని ఆమె ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వెకటరమణ, రాంపురం సర్పంచు, మాజీ జడ్పిటిసి శ్రీనివాసులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ఆంజినేయులు, గుట్టూరు మాజీ సర్పంచు సూర్యనారాయణ, రామకృష్ణరెడ్డి, మాజీ ఎంపిపి నరసింహులు, మాజీ వైస్ సర్పంచు సుబ్రహ్మణ్యం, త్రివేంద్రనాయుడు, మారుతిప్రసాద్ ప్రకాష్, సురేష్, శ్రీనివాసులు హేమంత్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్య, శస్త్ర చికిత్స శిభిరం

**పావగడ, జులై 22 ప్రభాతవార్త :** పావగడ తాలూకాలోని పేద ప్రజల కోసం తేజ్ చారిటబుల్, ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం 25వ తేది బృహత్ ఆరోగ్య, శస్త్ర చికిత్స శిభిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆ ట్రస్టు అధ్యక్షుడు సోమ్లానాయక్, కార్యదర్శి గాయత్రిబాయి ఓ ప్రకటనలో తెలిపారు. బెంగుళూరులో ప్రఖ్యాతగాంచిన ఎం.ఎస్.రామయ్య ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో శిభిరాన్ని పావగడ పట్టణంలోని తేజస్ లాడ్జ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిభిరంలో జనరల్ మెడిసిన్, జనరల్ శస్త్ర చికిత్స, ఎముకలు, కీలు, స్త్రీ రోగం, చెవి, ముక్కు, గొంతు, కణ్ణు, దంతు, సంబంధిత రోగాలు, చర్మ రోగం తదితర సంబంధిత వాటికి పరీక్షలు నిర్వహించి వాటి కావాల్సిన చికిత్సలను, మందులను పూర్తి ఉచితంగా అందజేయబడుతాయని వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంకాలం 4 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఇటువంటి శిభిరాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


## కె.రాంపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల యస్‌డియంసి అధ్యక్షునిగా నాగేష్ ఏకగ్రీవంగా ఎన్నిక


కె.రాంపురం ప్రభుత్వ పాఠశాల కమిటీ మెంబర్లు, పాఠశాల సిబ్బంది

**పావగడ, జులై 22 ప్రభాతవార్త :** పావగడ తాలూకా లోని కె.రాంపురం గ్రామంలోని ప్రభుత్వ ప్రైమరీ ప్రాథమిక పాటశాల యస్‌డియంసి నూతన అధ్యక్షునిగా కె.రాంపురం నాగేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నగేష్ రెండవ సారి యస్‌డియంసి అధ్యక్షునిగా ఎన్నిక కావడంతో అందరూ ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నన్ను రెండవ సారి యస్‌డియంసి అధ్యక్షునిగా ఎన్నుకొన్నందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇంద్రమ్మ, పిడిఓ అక్కులప్ప, సిఆర్‌పి చంద్రశేఖర్, గ్రామపంచాయితీ మాజీ అధ్యక్షుడు దేవేంద్ర గ్రామ పంచాయితీ మెంబర్‌ఎ.గోపి, రామాంజినప్ప, ఉపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్‌డిఎంసి కమిటీ మెంబర్లు రాజు, శంకరప్ప, పరమేష్ తదితరులు ఉన్నారు.

## త్వరలో మెగా డిఎస్‌సి రిలీజ్ చేస్తాం

**-ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి -ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్సీకి వినతి**


ఎమ్మెల్సీని సత్కరిస్తున్న దృశ్యం

**కొత్తచెరువు, జులై 22, ప్రభాతవార్త**

త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా మెగా డిఎస్‌సిని విడుదల చేయనున్నట్లు మండల కేంద్రమైన కొత్తచెరువులోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయానికి విచ్చేసిన పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచ ంద్ర రెడ్డి తెలియజేశారు. శనివారం మండల పరిధిలోని కేశాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు నారపరెడ్డి ఇటీవల పదోన్నతిపై ఎంఇఓ-1 నార్పలకు బదిలీ కావడంతో ఆయన వీడ్కోలు సభకు హాజరైన ఎమ్మెల్సీ అనంతరం డిఇఓ కార్యాలయాన్ని సందర్శించారు. డిఇఓ కార్యాలయం నందు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కోలుకున్న డిఇఓ యు.మీనాక్షిని పరామర్శించి, ఎడి-1 నాగరాజు, ఎడి-2 రామకృష్ణ, ఎడి-3 లాజర్‌లతో జిల్లాలోని పలు విషయాలపై ఎమ్మెల్సీ ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రభాతవార్త విలేకరి పది మూల్యాంకనం నందు పాల్గొన్న ఉపాధ్యాయులకు నూతనజీవో ప్రకారం రూ.10లు చెల్లించాలని నిబంధన ఉండగా, పాత నిబంధనతోనే రూ.06.70పైసలతో ఎందుకు చెల్లించారని ప్రశ్నించగా దీనిపై స్పందించిన ఎమ్మెల్సీ ఎడి-1 నాగరాజుతో వివరణ కోరారు. ఆయన వివరిస్తూ నూతన రూ.06.70పైసలతో చెల్లించిన మాట వాస్తవమేనని, నూతన నిబంధనల ప్రకారం నివేదిక పంపడం జరిగిందని, త్వరలోనే మిగిలిన మొత్తాన్ని కూడా వారి ఖాతాలకు జమచేయడం జరుగుతుందని వివరించారు. అదే విధంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఆయనకు ఎకరువు పెట్టి వాటి పరిష్కారానికి కృషి చేయాలని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎమ్మెల్సీకి విజ్ఞప్తి చేశారు. అలాగే విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు ఉన్న సిబ్బంది, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల యూనియన్ నాయకులు, తదితరులు కలసి వారి యొక్క సమస్యలను కూడా ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామచం ద్రారెడ్డి సానుకూలంగా స్పందిస్తూ మీ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీని కలసిన వారిలో పిఆర్‌టియు అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, రజనీకాంత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పురుషోత్తం, వైఎస్‌ఆర్‌టిఎఫ్ అశోక్‌కుమార్ రెడ్డి, రమణారెడ్డి, ప్రైవేటు స్కూల్స్ కరస్పాండెంట్‌లు ప్రభాకర్, సుధీర్, పుల్లారెడ్డి, సుబ్బారెడ్డి, ప్రసాద్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఎంపీడీఓ వరలక్ష్మిను సన్మానించిన వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు

**- మండలాభివృద్ధి తమ సంపూర్ణ సహకారం అందిస్తామని భరోసా**


ఎంపీడీఓ వరలక్ష్మిను సన్మానిస్తున్న వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు

**ఉరవకొండ, జూలై 22 ప్రభాతవార్త :** ఉరవకొండ మండల ఎంపీడీఓగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కట్టా వరలక్ష్మిను శనివారం వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఘనంగా సన్మానించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓను మర్యాదపూర్వకంగా కలిసిన వారు షాలువాకప్పి సన్మానించి పండ్లు అందించారు. మండలాభివృద్ధికి తమ సంపూర్ణ సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.తేజోనాథ్, నెరమెట్ల, ఆమిద్యాల సర్పంచులు యోగేంద్రరెడ్డి, శ్రీరాములు, పెన్నహోబిళం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, నాయకులు రాకెట్ల నాగరాజు, రాయంపల్లి ఎర్రిస్వామిరెడ్డి, వ్యాసాపురం ఉలిగప్ప తదితరులు ఉన్నారు.

## మణిపూర్ దారుణ ఘటన నిందితులను కఠినంగా శిక్షించాలి

**- మహిళల నగ్న ఊరేగింపు, అత్యాచారాలు ఘోరం**
**- ఉరవకొండలో సీపీఐ, ఏఐఎస్‌ఎఫ్ ఆందోళన**


డా॥బి.ఆర్.అంబేద్కర్ సర్కిల్‌లో ఆందోళన చేస్తున్న సీపీఐ, ఏఐఎస్‌ఎఫ్ విద్యార్థులు

**ఉరవకొండ, జూలై 22 ప్రభాత వార్త :** మణిపూర్‌లో కూకి వర్గానికి చెందిన ఇద్దరు మహిళలను కొందరు పురుషులు నగ్నంగా ఊరేగించి వారిపై అత్యాచారం చేయడం సభ్య సమాజం సిగ్గుతో తలదించుకోవాల్సిన అమానవీయ ఘటనని బాధ్యులను కఠినంగా శిక్షించాలని సీపీఐ, ఏఐఎస్‌ఎఫ్ డిమాండ్ చేశాయి. ఘటనను నిరసిస్తూ ఉరవకొండ పట్టణంలో ర్యాలీ, రాజ్యాంగ నిర్మాత డా॥బి.ఆర్.అంబేద్కర్‌విగ్రహం సర్కిల్‌లో మానవహారం, ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఐ తాలుకాకార్యదర్శి జి.మల్లికార్జున మాట్లాడుతూ మే నెల 4వ తేదీన జరిగిన ఈ అకృత్యానికి సంబంధించిన 26 సెకెన్ల వీడియో సామాజిక మాధ్యమాల్లో బయటకు వచ్చే వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈవిషయం గూర్చి తెలియకపోవడం దారుణమన్నారు. మనం ప్రజాస్వామ్యదేశంలో ఉన్నామా లేక ఆటవిక రాజ్యంలోనా అన్న అనుమానం వేసో ందన్నారు. ఘటనపై సమగ్రవిచారణ జరిపి ఈ దారుణం ఘటన వెనుక ఎవరి ప్రమేయమున్నా వదిలిపెట్టకుండా అందరినీ కఠినాతికఠినంగా శిక్షించా లన్నారు. పోలీసులు అరెస్టు చేసిన నలుగురు నిందితులను బహిరంగంగా ఉరి తీయాలని అప్పుడు మరెవరూ ఇలాంటి దారుణాలకు ఒడిగట్టకుండా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మల్లికార్జున, సుల్తాన్, మహిళా సంఘం నాయకులు వన్నూరమ్మ, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు చిరంజీవి, తోపుడుబండ్ల సంఘం నాయకులు గంగాధర్, చెన్నరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం, అనర్థదాయకం..!

**- జిల్లా బాలల పరిరక్షణ సమితి బాలల సంరక్షణ అధికారి వెంకటేశ్వరి**
**- అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో అవగాహన సదస్సు**


అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న బాలల సంరక్షణ అధికారి వెంకటేశ్వరి

**ఉరవకొండ, జూలై 22 ప్రభాతవార్త :** బాల్య వివాహాలు చట్ట రిత్య నేరం, అనర్థదాయకమని జిల్లా బాలల పరిరక్షణ సమితి బాలల సంరక్షణ అధికారి వెంకటేశ్వరి అన్నారు. పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలోగల డా॥బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం జిల్లా మహిళా, శిశు అభివృద్ధి సంస్థ, జిల్లా బాలల సంక్షరణ సమితి ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, అనర్థాలు, చట్టపరమైన శిక్షలపై ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సునీత అధ్యక్షతన విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరి మాట్లాడుతూ అమ్మాయిలు 18 సంవత్సరాలు, అబ్బాయిలు 21 సంవత్సరాలు పూర్తీ అయిన తరువాతనే పెళ్లిళ్ల చేసుకోవాలన్నారు. చిన్న వయసులో పెళ్లిళ్ల చేసుకోవడంవల్ల ఆరోగ్యపరమైన, కుటుంబ పరమైన సమస్యలు తలెత్తి అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వాలు పిల్లలకు అందించే వివిధ పథకాలు, వాటిని అమలు చేస్తున్న సంస్థలు, అడ పిల్లల పరిరక్షణ, భద్రత కోసం పాటించాల్సిన పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజమ్మ, మహిళా పోలీస్ అనీత, డీసీపీయూ సిబ్బంది రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎనుములపల్లిలో "కాలువ పాపమ్మ జాతర"


వనదేవతకు పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

**పుట్టపర్తి, జూలై 22, ప్రభాతవార్త :** శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తి సమీపాన ఎనుములపల్లి గ్రామంలో కాలువ పాపమ్మ జాతర నిర్వహించారు. వర్షాలు కురవాలని కోరుకుంటూ అరణ్యంలోని వనదేవత కాలువ పాపమ్మ జాతర నిర్వహించారు. వర్షాలు కురవాలని కోరుకుంటూ అరణ్యంలోని వనదేవత కాలువ పాపమ్మఆతర చేటప్టారు. గత మూడు రోజులుగా గ్రామంలోని సత్యమ్మ దేవత వద్ద బొడ్రాయికి రోజుకు 108 బిందెల నీళ్ళతో ఫలం, పుష్పం, కాయ, కర్పూరం సమర్పించి పూజలు చేశారు. మూడోరోజున గ్రామస్తులు అందరూ కలసి ఎద్దులబండ్లు, ట్రాక్టర్లతో గ్రామంలోని దేవాలయాలకు ప్రదక్షిణలు చేశారు. అనంతరం డప్పులు, మేళతాళాలతో ఊరేగింపుగా అరణ్యానికి వెళ్ళారు. అక్కడ వన దేవత కాలువ పాపమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి వనభోజనాలు చేశారు. కోలాటన్నలు, జానపద నృత్యాలు, భక్తిగేయాలాపనలతో అమ్మవారికి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. వర్షాలు కురిపించి కరుణించి కాపాడమనివేడుకున్నారు. కాలువ పాపమ్మ జాతర నిర్వహిస్తే తప్పక వర్షాలు కురుస్తాయని గ్రామస్తులు ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేశారు. అనాదిగా, ఆనవాయితీగా ఈజాతర చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం ఎద్దుల బండ్లసవారి నిర్వహించారు.


కాలువ పాపమ్మకు ఎడ్లబండ్ల జాతర దృశ్యం

